# ఎయిడ్స్‌పై అపోహలు తొలగించాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

నీలగిరి,డిసెంబర్ 1: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఆ వ్యాధిపై అవగాహన కల్పించడంతో వారిలో ఉన్న భయాన్ని, అపోహలను తొలగించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో లెట్ కమ్యూనిటీస్ లీడ్ అనే నినాదంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని పారదోలడానికి జిల్లా యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలను ఈ వ్యాధి పట్ల చైతన్య పరిచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎయిడ్స్ రోగులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యుల సలహా పాటిస్తే ఆ వ్యాధి నియంత్రణలో ఉంచవచ్చని చెప్పారు. ఎయిడ్స్ రోగులను ప్రభుత్వ పరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 9శాతం ఉన్న ఎయిడ్స్‌ను ప్రస్తుతం 0.5 శాతానికి తగ్గించగలిగినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లాలో వ్యాధి నిర్మూలనకు తోడ్పాటు అందించిన వివిధ ఉద్యోగులకు ప్రశం సాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా 5కే మారథాన్, క్విజ్ పోటీలు, హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై చేపట్టిన రిల్ మే కింగ్, డ్రామా స్కిట్ పోటీల్లో గెలుపోందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. ఎయిడ్స్ నియంత్రణ అధికారి సుధాకర్, లెప్రసీ నోడల్ అధికారి హరికృష్ణ, ప్రాజెక్టు డైరెక్టర్ ఆప్ సీబీఓ నందిని, గ్రీన్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ సంజీవ్, డవై ఆర్‌జీ కేర్ జిల్లా మేనేజర్ సయ్య ద్ సజ్జద్ అలీ, డీపీఎం జోసఫ్ పాల్గొన్నారు.



నీలగిరి : మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

### ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలి

రామగిరి: ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా తెలిపారు. చర్లపల్లిలోని ఆ కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డేని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ పీఓ అపర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎయిడ్స్ ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపాల్ హిమాజ, పీఓ మణేమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులున్నారు.

### అనాథ పిల్లలకు వస్తువుల పంపిణీ

నార్కట్‌పల్లి: కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సై న్సెస్ విద్యార్థులు శుక్రవారం నల్లగొండంలోని ఛారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌లోని అనాథ పిల్లలకు విద్యా సామగ్రి, రోజువారి వస్తువులను అందజేశారు.కార్యక్రమంలోవిద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లిలో ఓగోడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఈశ్వరి, ఏఎన్ఎం రూప, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్: మంగళపల్లిలో ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు, వైద్య సిబ్బంది



రామగిరి: సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు




నార్కట్‌పల్లి : అనాథ పిల్లలకు వస్తువులు పంపిణీ చేస్తున్న కామినేని డెంటల్ కళాశాల విద్యార్థులు



నల్లగొండ : తల్లితో టీవీ వీక్షిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

# ఫుల్ బిజీ నుంచి కాసేపు సరదాగా

- కుటుంబ సభ్యులతో మన ఎమ్మెల్యేలు

నల్లగొండ, నవంబర్ 1 : ఎన్నికల నేపథ్యంలో దాదాపు 50 రోజులు అధికారిక కార్యక్రమాలతో పాటు ప్రచారాల్లో బిజీగా గడిపిన జిల్లాలోని నలుగురు ప్రజా ప్రతినిధులు శుక్రవారం పూర్తి విశ్రాంతి తీసుకున్నారు. ఇంట్లోనే ఉండి కుటుంబంతో సరదాగా గడిపారు. అలాగే వచ్చిన పార్టీ శ్రేణులతో మాట్లాడారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పోలింగ్ ముగిసిన తర్వాత నల్లగొండలోని తన నివాసానికి కుటుంబ సమేతంగా వెళ్లి రోజంతా అక్కడే గడిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులను పిలిచి ఓటింగ్ సరళిపై చర్చించారు.నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో సరదాగా గడిపారు. జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీలో తన నివాసంలో కుటుంబ సభ్యులతో గడుపుతూ వారితో కలిపి భోజనం చేశారు.

గడిచిన నాలుగున్నరేండ్లుగా ఎమ్మెల్యేగా నల్లగొండ అభివృద్ధిపై దృష్టి సారించిన భూపాల్ రెడ్డి నిత్యం ప్రజలతో తప్ప కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వని పరిస్థితి. గురువారం ఎన్నికలు పూర్తి కావడంతో పార్టీ కార్యకర్తలతో పాటు కుటుంబ సభ్యులకు పూర్తి సమయమిచ్చి వారితో సరదాగా గడుపుతూ వారితోనే కలిసి భోజనం చేశారు.



నల్లగొండలోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్లగొండ, డిసెంబర్ 1: ఈ నెల 3న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పల పల్లి లోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు సంబంధించి డిసెంబర్ 3 ఉదయం 8 గంటలకు నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపును చేపట్టనున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం ఆది వారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆయా అసెంబ్లీ నియోజక వర్గాలకు వేర్వేరుగా కౌంటింగ్ హాల్‌లను ఏర్పాటు చేశామని... ఒక్కో నియోజకవర్గంలో ఈవీఎంల ఓట్ల లెక్కింపుకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపులో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించనున్నట్లు తెలిపిన కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా టేబుళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశామని...ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్నవారికే స్ట్రాంగ్ రూమ్స్‌లోకి అనుమతి ఇస్తున్నామని... స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట నిఘా భద్రతను ఏర్పాటు చేశామని అన్నారు.




నల్లగొండ కౌటింగ్ కేంద్రంలో సిద్ధం చేస్తున్న సీసీ కెమెరాలు



నల్లగొండ కౌంటింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్తు

# తుంగతుర్తి దంగల్ విజేత ?

- హ్యాట్రిక్‌పై ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ధీమా
- ఎదురు చూపులకు రేపటితో తెర

తుంగతుర్తి, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల దంగల్ ముగిసింది. హోరా హోరా ప్రచారాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు తమ శక్తియుక్తులను శాయశక్తులా వినియోగించారు. తుంగతుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొన్నది. బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్, బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. అరవయేండ్లలో జరుగని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కేవలం పదేండ్లలో చేసిన తీరును, మళ్లీ ఆశీర్వదిస్తే పెండింగ్ పనుల పూర్తిని, చేయబోయే అభివృద్ధిని, రెట్టింపుతో అందించనున్న సంక్షేమాలను వివరిస్తూ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ కాంగ్రెస్ గ్యారెంటీలను వివరిస్తూ గ్రామాలను చుట్టివచ్చారు. విస్తృత ప్రచారాలు, ఎన్నికల సంఘం విజ్ఞప్తుల నేపథ్యంలో చైతన్యవంతులైన ఓటర్లు ఈసారి భారీగా పోలింగ్‌లో పాల్గొన్నారు. దాంతో 2018 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌తో పోల్చితే ఈసారి పోలింగ్ శాతం పెరుగడం గమనార్హం.

చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాలే తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ధీమా వ్యక్తం చేయగా కాంగ్రెస్ గ్యారెంటీ హామీలు తనకు 10 వేలకు పైగా మెజార్టీ తెచ్చిపెడుతాయని మందుల సామేల్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఆదివారం చేపట్టనున్న ఓట్ల లెక్కింపుతో విజయహారం ఎవరి మెడను అలంకరించనున్నదో తేలనున్నది.

### మాలధారులకు అన్నదానం

కోదాడ రూరల్, డిసెంబర్ 1 : పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిదానంలో శుక్రవారం దాత కారుమంచి శ్రీనినివాస్‌రావు కుమార్తె లక్ష్మీవర్షిత పుట్టినరోజు సందర్భంగా మాలధారులకు అన్నదానం నిర్వహించారు. సన్నిదానం నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారామ్‌సింగ్, గడ్డం వెంకటసూర్యారెడ్డి, గురుస్వామి రంగారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.